
# మళ్లీ మధుమాసం



**సావిత్రికి** ఆవేళే అనిపించింది – తమ వైవాహిక జీవితం ఉండవలసినంత రంజుగా ఉండటం లేదని. 'పెళ్లయి పాతికేళ్లయింది. సిల్వర్ జూబిలీ మేరేజ్ ఏనివర్సరీ వచ్చే నెలే. పిల్లలిద్దరికీ పెళ్లయింది. వాళ్లిప్పట్లో పిల్లలు వద్దనుకోవడం వల్ల కానీ, లేకపోతే ఈ పాటికి అమ్మమ్మ అయివుండేది. భర్త బిజినెస్ పనుల్లో కొట్టుమిట్టాడుతూనే ఉన్నాడు.

ఇలాటి సందర్భాల్లోనే శృంగార జీవితం పూర్తిగా దెబ్బతినిపోతుందని ఈ మేగజైన్ వాడు ఘోషిస్తున్నాడు. ఓ వ్యాసం రాసి, దాని కింద ఓ క్వొశ్చనీర్ కూడా ఇచ్చేడు – నెల కెన్నిసార్లు కలుస్తున్నారు, ఎంతసేపు సాగిస్తున్నారు – గట్రా, గట్రా. వాడి రేటింగు ప్రకారం తమ సెక్స్ లైఫ్ 'బిలో ఏవరేజి' అని తెలిసి వచ్చింది. నివారణోపాయాలు వచ్చే సంచికలోనట.

వచ్చే సంచిక వెలువడే దాకా సావిత్రి ఆగలేకపోయింది. భర్తతో చర్చించడం దండగని ఆమెకెలాగూ తెలుసు. తనే ఆలోచించింది. 'అతనికి కెరీరే ముఖ్యం. తనంటే చచ్చేటంత ఇష్టమన్నమాట నిజమే. అయినా ఆ ఇష్టాన్ని, ఆ ప్రేమను వ్యక్తీకరించి, జీవితంలో కొత్త రంగులు, కొత్త రుచులు నింపాలి కదా. లేకపోతే చప్పబడిపోయి భార్య బోరు కొట్టేస్తుంది. ఆ మాటకొస్తే తనలో మాత్రం మార్పు రాలేదూ?

పెళ్లయితన కొత్తల్లో పులకించినట్లుగా తను పులకిస్తోందా? శరీరం వింటినారిలా బిగుస్తోందా? గుండెల్లో లావా పొంగి, నిట్టూర్పుల ద్వారా బయటకు వస్తోందా? ఆయనకీ అంతే. అందువల్ల ఏం చేయాలి? కొత్తదనం కోసం జీవిత భాగస్వామిని మార్చలేము కదా, ఆ మనిషినే కొత్త రకంగా 'ప్రజెంట్' చేయాలి.

అసలు బోరు ఎందుకు కొట్టాలి? రోజూ శృంగారం నెరపినా మంచిదేనంటున్నారుగా డాక్టర్లు. తామలా చేయరేం? అందుబాటులో ఉండడం వల్లనే దానికి అర్రులు చాచడం లేదు తామిద్దరూ. 'చెయ్యి చాచితే అందే వాటికి పరుగులెందుకు?' అనే భావన కాబోలు. ఒకరి శరీరాలు మరొకరికి చిరపరిచితం. ఏ కండ ఎక్కడ ఏ మలుపు తిరిగిందో, ఎక్కడ ఏ పుట్టుమచ్చ ఉందో, ఎక్కడ శ్రుతి చేస్తే ఎలాటి స్పందన వస్తుందో ఇద్దరికీ పదో ఎక్కం అంత క్షుణ్ణంగా తెలుసు. అందుకేనేమో హుషారు పోయింది.

కొత్తదాన్ని 'ఎక్స్‌ప్లోర్' చేయడంలో ఉన్న మజా ఇప్పుడెలా వస్తుంది? పెళ్లయిన కొత్తలో పండక్కి పుట్టింటికి వెళ్లినప్పుడు స్నానానికి వెళితే చాలు, తలుపు సందుల్లోంచి చూసేవారు. ఇప్పుడు ఆయనెదురుగా 'బ్రా' వేసుకుంటున్నా తలెత్తి చూడరు. ఛ, తను ముందునుండి కొద్దిగా, కొద్దిగా చూపిస్తూ, కొద్ది కొద్దిగా రుచి చూపిస్తూ వస్తూ ఉంటే ఇవాల్టికి కూడా తెలుసుకోవలసినది ఇంకా మిగిలి ఉండేదాయనకు. అప్పుడు చెప్పేవాళ్లు లేకపోయారు. ఇప్పుడనుకుని ఏం లాభం? ఎవర్ననుకొని ఏం లాభం? తన వళ్లు తన వశంలో ఉంటేగా, ఆయన చెయ్యి పడగానే మైనంలా కరిగిపోతుంది.

ఇప్పటికైనా మేలుకోవాలి. ఏనివర్సరీ నాటికి చక్కటి ఏర్పాట్లు చేసి, కొత్త దంపతుల్లా శృంగారాన్ని అనుభవించాలి. ఆయన్ని ఊరించాలి. ఊరించినప్పుడే సెక్స్ విలువ పెరుగుతుంది. ఊరించి, ఉద్రేకపరిస్తే ఆయనా తనను ఉద్రేకపరచగలడు, ఉత్సాహం నింపగలడు.'

సావిత్రి మాటకు రాజా ఎన్నడూ అడ్డుచెప్పలేదు. 'సిల్వర్ జూబ్లీ మేరేజ్ ఏనివర్సరీకి కాస్త డబ్బు ఖర్చు అవుతుందండోయ్' అనగానే 'నీ ఇష్టం. ఎకవుంట్లో డబ్బుందిగా' అన్నాడు. ఆవేళ్టి నుంచి సావిత్రి తిరగని ఫర్నిచరు షాపు, కన్సల్ట్ చేయని ఇంటీరియర్ డెకరేటర్ లేదు. పని త్వరగా చేయడానికి ఎంత డబ్బు ఖర్చయినా ఫర్వాలేదంది. మూడు వారాలు తిరక్కుండా బెడ్‌రూమ్‌లో నాలుగుగోడల నిండా వాల్-టు-వాల్ అద్దాలు వెలిసాయి. రూఫ్‌లో పెద్ద చక్రం లాటి ప్లాస్టరాఫ్ పారిస్ బొమ్మ, వాటినిండా ఖజురాహో శిల్పాలు, మధ్యలో బెల్జియం అద్దం. 'మొఘలే ఆజం సెట్టింగు వేయిస్తున్నావా?' అన్నాడు రావు, ఈ అద్దాలు చూసి. 'సెక్స్‌కర్నాహైతో దర్నాక్యా?' అంది సావిత్రి ప్రబంధనాయిక పోజు పెట్టి. రాజా ఆమె పిరుదులపై చరిచి 'బాగానే ఉన్నావు, మధుబాలా కుమారీ, పిల్లలు వచ్చి చూస్తే అదోలా ఉండదూ' అన్నాడు.

"అందుకేగా కర్టెన్లు పెట్టాను. రాత్రి మాత్రమే కర్టెన్లు తీయబడును. మన దివ్యసుందర విగ్రహం ఎల్లెడలా విశ్వరూప దర్శనం కావించును" అందామె నవ్వుతూ.

"అమ్మో, ఒక్క సావిత్రికే తాళలేకపోతూ ఉంటే ఇందరు సావిత్రులా...?" అన్నాడు రావు భయం నటిస్తూ.

"భయమేల నాథా, అంతమంది రాజాలూ ఉంటారుగా. తాళలేకపోవటానికేం, హుషారు తెప్పించే చిట్కాలు మా వద్ద కొల్లలుగా ఉండగా..." అంది అతని బుగ్గ మీద చిటికేసి.

ఆ చిట్కాలన్నీ ఏనివర్సరీ నాటికి రెడీ అయ్యాయి. కదిలే మంచం, వాటర్ బెడ్, ఏరికోరి తెచ్చిన హుషారైన మ్యూజిక్, అగరువత్తుల ధూపం, శాటిన్ దుప్పట్లు, స్ప్రే, వీడియోలో నీలిటేపులు, పిక్-మీ-అప్ కాక్‌టైలూ, తగుపాళ్లలో భోజనం, తాంబూలం...

"అంతా బాగానే ఉంది. ఇంత బిల్డప్ ఇచ్చి నువ్వు మాత్రం చీరా, జాకెట్టూ వేసుక్కూచున్నావేమిటి?" అన్నాడు రాజా ఆమెను దగ్గరకు లాక్కోబోతూ.

"అందులోనే ఉంది మజా. మిమ్మల్ని మాత్రం సిల్కు పైజమా, లాల్చీ ఎందుకు

వేసుకోమన్నాననుకున్నారు? ఓ చిన్న తమాషా అన్నమాట. ఎప్పటిలాగా మీద పడి పరపరా బట్టలన్నీ లాగేయడం కుదరదివాళ. 'టాస్' వేద్దాం. ఎవరోడిపోతే వాళ్లు ఒక్కోటి వలిచి పడేయాలన్నమాట. మేగజైన్లో రాసాడు. బావుంది కదూ..."

"ఏడిసినట్టుంది. ఆ రాసేవాళ్లు ఇవన్నీ చేస్తారా ఏమన్నానా? నెల్లాళ్లనుంచీ ఉపవాసం చేయించమని కూడా వాళ్లే రాశారా?" అన్నాడు రాజా చికాగ్గా.

"చూసారా? అంతకుముందు అనేకసార్లు నెలకు పై బడే కలవకుండా ఉన్నాం అనేక సార్లు. అప్పుడేమీ 'మిస్' కాలేదు మీరు. 'ఈ నెల్లాళ్లూ బంద్' అని ముందుగానే చెప్పడం వల్ల మీకు ఆరాటం పెరిగింది. అదేమాట టెక్నిక్! మీరు ఏమనుకున్నా సరే, ఈ 'స్ట్రిప్‌టీజ్' తప్పదు. దీనివల్లనే 'ఎక్సైట్‌మెంట్' పెరుగుతుంది."

"సరే కానీ" అన్నాడు రాజా నవ్వు మొహానికి పులుముకుని.

ఇద్దరూ బొమ్మా, బొరుసు చెప్పుకుని కాయన్ ఎగరేసారు. అదెక్కడ పోయిందో కానీ కనబల్లేదు. "అసలే డిమ్ లైట్, ఏం కనబడుతుంది? నువ్వే గెలిచావని ఒప్పుకుంటానులే, పైజమా విప్పేయనా?" అన్నాడు రాజా.

"నో, నో, ముందు లాల్చీనే. అయినా కాయిన్ వెతుకుదాం పట్టండి, మీ దయాదాక్షిణ్యాలెందుకు నాకు?" అంది సావిత్రి. ఇద్దరూ మంచం కింద దూరి దుప్పట్లు లాగి పారేసి వెతికారు. పావుగంటైనా కనబడక పోయేసరికి రాజాకి చికాకుపుట్టి "ముందీ వెధవ మ్యూజిక్కోటీ" అంటూ పాట 'ఆఫ్' చేసేసాడు. పరిస్థితి విషమించవచ్చని గ్రహించి రుక్మిణి ఇంకో 'కాయిన్'తో 'టాస్' వేద్దామంది.

పదినిమిషాలు గడిచేసరికి సావిత్రి ఒంటిమీద సాటిన్ లంగా మిగిలింది. రాజాకి ఏదీ మిగల్లేదు. ఈ సారి 'టాస్'లో సావిత్రి ఓడిపోయింది. లంగా ముడి విప్పేస్తే రొమాంటిక్‌గా అది తన పాదాల మీద కుప్పగా కూలుతుంది అనుకుంటూ ముడి విప్పబోయింది. రాలేదు. 'ట్యూబులైటు వేయనా, బాగా కనబడుతుంది' అంటున్నాడు రాజా. 'ఉండండి, రొమాంటిక్ మూడ్ పోతుంది' అంది సావిత్రి. మళ్లీ ప్రయత్నించింది. పీటముడి పడిపోయింది. రావటం లేదు. లంగా పైకి లాక్కొని పళ్లతో ఇప్పబోయింది. ఒంగడానికి శరీరం సహకరించలేదు. 'రూల్స్ రిలాక్స్ చెయ్యి, నేను ఇప్పేస్తా' అన్నాడు అసహనంగా నిలబడ్డ రాజా.

"ఆగండి, మీ కన్నింటికీ తొందరే, ఓ సరదా, పాడూ లేదు. ఎంతసేపూ ఒకటే ఆత్రం." అంటూ విసుక్కుంది సావిత్రి లంగాబొందు మీది కోపాన్ని భర్త మీదకు మళ్లించి. పది, పదిహేను నిమిషాలయినా ముడి రాలేదు. ఆమెకి కళ్లనీళ్లు వచ్చాయి. ఇటు చూస్తే భర్త చల్లబడిపోయి ఉన్నాడు. మ్యూజిక్ సిస్టమ్ దగ్గరకి వెళ్లి కాసెట్ల మీద పేర్లు చదువుతున్నాడు.

"సరే, మీరే వచ్చి ముడి ఇప్పండి" అంది సావిత్రి ఓటమి నంగీకరిస్తూ. రాజాలో ఒక్కసారి హుషారు వచ్చింది. పరుగున వచ్చి ఆమెను కౌగలించుకున్నాడు. నడుం గట్టిగా హత్తుకుని మంచం మీదకు తోస్తూనే చెయ్యి కిందకు పోనిచ్చాడు. అది ముడి దాటి, లంగా అంచుల్ని అందుకోవడానికి ప్రయత్నిస్తూంటే 'ముడో!?' అంది సావిత్రి.

దానికి సమాధానంగా రాజా ఏ ముతకమాట వాడాడో కానీ రూఫ్ మధ్యలో ఉన్న బెల్జియం అద్దంలో ప్రతిఫలించిన సావిత్రి ముఖం మీద నవ్వు మొలిచింది. ఆమె కొంటెగా అతని చెవి కొరికింది.

(ఆంధ్రప్రభ వీక్లీ డిసెంబరు 97)